# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జూలై 24, 2025 | సంపుటి - 20 | సంచిక 193 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఉపరాష్ట్రపతి రాజీనామాపై
# తొలగని ఉత్కంఠ

- ఆ రోజు రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా
- జాతీయ మీడియాలో ఆశ్చర కథనాలు
- తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి



న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వాఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు 2లో

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు
- వెనకబాటుతనం ప్రాతిపదకిన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మిడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.**

న్యూఢిల్లీ : కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. 2లో



## పరిశ్రమలు రావాలి...
# ఉపాధి దక్కాలి

### సిఎం రేవంత్ సంకల్పం ఇదే

సచివాలయంలో ఫిక్కీ సిఐఐ తదితర సంస్థలతో శ్రీధర్ బాబు


**తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు.**

హైదరాబాద్ : తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. మిగతా 2లో



## నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

ఆగస్ట్ 11న హాజరు కావాలని ఆదేశం



హైదరాబాద్ : ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. 2

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత


- మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి



హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. 2

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

- తెలంగాణ నేతలకు బిజెపి అన్యాయం చేస్తోంది
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- ఢిల్లీ మిడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్



న్యూఢిల్లీ : బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామా తో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మిడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. మిగతా 2లో

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

- వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
- అధికారులతో సమిక్షించిన మంత్రి పొన్నం
- కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్




**రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమిక్షించారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు- చేయాలని అధికారులను ఆదేశించారు.**

హైదరాబాద్ : ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 2లో

## మహాలక్ష్మితో ఆర్టీసికి
# లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి




**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ- సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.**

హైదరాబాద్ : ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు- చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. మిగతా 2లో

## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

2



## నక్షా లేని గ్రామాలకు
# తుదిరూపు

- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బిఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రిపొంగులేటి సమిక్ష

హైదరాబాద్ : దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి 2లో

## పెట్టుబడులకు అనుకూలంగా
# ఆంధ్రప్రదేశ్

- ఎడారిలో ఒయాసిస్సు.. దుబాయ్ అభివృద్ధి
- అక్కడి అభివృద్ధిలో భారతీయుల పాత్ర
- 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
- ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
- ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు

**సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు.**



విజయవాడ : ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. 2లో

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ- అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు- పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు ఢిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ- ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.

# పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

హైదరాబాద్,జూలై23 : గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

## నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటు-లు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ-సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ- సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

## పరిశ్రమలు రావాలి...
# ఉపాధి దక్కాలి

'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటు-న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్‌టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ-ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ- డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు- కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# ప్రభుత్వం అప్రమత్తం

ఎన్డీఆర్ఎఫ్, ఏస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ- ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ- కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో-టె-త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫి కేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటు-న్నారు.. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.

# పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు-భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు-చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇన్వోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రాఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ – యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

**హాస్టళ్లలో ఇక స్టీల్ పాత్రల వినియోగం**

**గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి**

**ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి**



హైదరాబాద్,జూలై23 : రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన ,ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ఇందుకు అయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందిం చేందుకు 'మిషన్ ప్రకృతి'పై కుదుర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాథుడు లేదని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్ కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా గారికి ఇప్పటికే సూచనలు చేసినట్లు- చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడినని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల హితాన్ని దృష్టిలో పెట్టుకొని, సబ్జెక్ట్ వారీగా వెనుకబడ్డ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జోనల్ అధికారులకు, ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు ఇచ్చారు. డైనింగ్ హాల్స్, మెస్‌లో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని, వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన నిధుల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. పరకాల డిగ్రీ కళాశాల తాత్కాలిక మరమ్మత్తులకు అవసరమైన నిధులను ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి ఆ కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల డైట్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీల పెంపుపై దృష్టి సారించలేదని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెస్ , కాస్మెటిక్ చార్జిలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం, షూస్, పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ మేటర్, 010 పద్దు వేతనాలు, హెల్త్ కార్డుల పరిష్కారానికి ప్రభుత ముఖ్య కార్యదర్శితో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటుపాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి మాట్లాడుతూ... ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రభుత్వనికి అండగా ఉండడంతో సంస్థ మరిన్ని నూతన లక్ష్యాలను చేరగలదని ఆమె అభిప్రాయపడ్డారు.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

**వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం**

**మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ,జూలై23 : భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన బలగాలు

**నలుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదుల అరెస్ట్**

అహ్మదాబాద్,జూలై23 : భారత్‌లో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ టెర్రర్ స్క్వాడ్ బుధవారం నాడు భగ్నం చేసింది. అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు చెందిన నలుగురు టెర్రరిస్టులను అరెస్టు చేసింది. వీరిలో ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నొయిడాలో, మరో ఇద్దరిని గుజరాత్‌లోని అహ్మదాబాద్, మోడాసాలో అరెస్టు చేసింది. అరెస్టు చేసిన ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సైఫుల్ ఖురేషి, జీషన్ అలీగా గుర్తించారు. వీరంతా 20-25 ఏళ్ల లోపు వారేనని, దేశంలో భారీ కుట్రలకు వీరు ప్లాన్ చేశారని గుజరాత్ పోలీసులు తెలిపారు. వీరు సోషల్ మీడియాలో ఒకరితో ఒకరు సంబంధాలు నెరపుతున్నట్టు- గుర్తించామని, తదుపరి విచారణ జరుపుతున్నామని తెలిపారు. కాగా, ఢిల్లీ పోలీసులు సైతం గతేడాది ఆగస్టులో అల్‌ఖైదా అనుబంధ టెర్రర్ మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో 14 మందిని అరెస్టు చేశారు. వీరికి వివిధ రకాల ఆయుధాల వాడకంలో శిక్షణ ఇచ్చినట్టు గుర్తించారు.

# పల్నాడు జిల్లాలో దారుణం

**తల్లండ్రీకొడుకుల దారుణ హత్య**

**నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డి అరెస్ట్**

బాపట్ల,జూలై23 : ఉమ్మడి ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం పాత మాగులూరు శివారులో తండ్రీ కొడుకు దారుణ హత్యకు గురయ్యారు. పల్నాడు జిల్లా నరసరావుపేట కోర్టు వద్ద తండ్రి కొడుకులు వీరాస్వామి రెడ్డి, ప్రశాత్ రెడ్డిని బుధవారం కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి.. కారులో తరలించారు. ఆ తరవాత వారిని శివారులో గొంతుకోసి హత్య చేశారు. ఈ ఘటనలో ప్రధాని నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందులో భాగంగా నిందితుడు గడ్డం అనిల్ కుమార్ రెడ్డిని విచారిస్తున్నారు. అయితే ఆర్థిక లావాదేవీల్లో విబేధాల కారణంగానే వీరిద్దరిని ప్రత్యర్థులు హత్య చేశారని పోలీసులు వివరించారు. కిడ్నాప్ చేస్తుండగా ఈ విషయాన్ని అక్కడే ఉన్న స్థానికులు చూసి.. ఆ కారును బైక్‌పై వెంబడించారు. అంతేకాకుండా.. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. ఇక ఈ తండ్రీ కొడుకులను సంతమాగులూరు మండలం పాత మాగులూరు వద్దనున్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లోకి తీసుకు వెళ్లి.. వారి గొంతు కోసం హత్య చేశారు. ఇంతలో బైక్‌పై వచ్చిన స్థానికులతోపాటు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆ క్రమంలో వారంతా కలిసి.. ఈ కేసులో ప్రధాన నిందితుడు అనిల్ కుమార్ రెడ్డిని పట్టుకున్నారు. మరోవైపు గొంతు కోయడంతో ఆ తండ్రీకొడుకులు ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. వారి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాధిత కుటుంబికులు.. ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఇక ఈ ఘటనలో నిందితులు ఉపయోగించిన స్కార్పియో కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య వెనుక ఎవరెవరూ ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు.

# ములుగు జిల్లాలో భారీ వర్షాలు

**బొగత జలపాతం పరవళ్లు**

ములుగు,జూలై23 : ములుగు జిల్లాలో భారీగా వర్షాలుకురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగుతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాజేడులో కుండపోత వర్షాలతో బొగత జలపాతం పరవళ్లు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో పర్యటకుల భద్రత దృష్ట్యా ఈ జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ నెల 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఈ జలపాతం మూసిఉంటుందని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఇప్పటికే అప్రమత్తమైన అధికారులు.. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. సందర్శకులను అనుమతించడంలేదు. మరోవైపు, ముత్యంధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను సైతం శాశ్వతంగా మూసివేస్తున్నట్లు-ప్రకటించారు. పర్యటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని తెలిపారు.

# నిరుపేదలకు అండగా నిలవాలి

**వారికి ఆసరా అందించి స్థిరపడేలా చేయాలి**

**ఫిక్కీ మహిళా పారిశ్రామికవేత్తలతో కలెక్టర్**

విజయవాడ,జూలై23 : ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నిరుపేదలకు ఆసరాను అందించి, జీవితంలో స్థిరపడేలా ఫిక్కీ మహిళాపారిశ్రామికవేత్తలు మార్గదర్శకులుగా నిలవాలని.. ప్రభుత్వం పేదరికాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంతో అమలుచేస్తున్న పీ4 విధానంలో భాగస్వాములుగా ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ విజయవాడ ప్రతినిధులతో బుధవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో పీ4 విధానం అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికాన్ని సమూలంగా నిర్మూలించి, 2047 నాటికి స్వర్ణాంధ్రను సాధించాలనే లక్ష్యంతో పీ4 విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలు పూర్తిస్థాయిలో పేదరికం నుంచి బయటపడలేకపోతున్నారనే విషయాన్ని గుర్తించి, పీ4 విధానంలో మార్గదర్శులు ద్వారా నిరుపేదలైన బంగారు కుటుంబాలను ఎంపిక చేసుకొని వారిని దత్తత తీసుకోవడం ద్వారా ఆయా కుటుంబాలు వారు ఆర్థికంగా, కుటు-ంబ పరంగా ఆశించిన స్థాయిలో ఆర్థిక, ఆరోగ్య పరిపుష్టిని సాధించేవరకు చేయూతనివ్వడం ముఖ్య ఉద్దేశమన్నారు. పీ4 విధానం ద్వారా బంగారు కుటు-ంబాన్ని ఎంపిక చేసుకొని ఆ కుటు-ంబంవారు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించి విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో ఆసరా ఇచ్చేందుకు ఆర్థిక పరిపుష్టి సాధించిన వారు మార్గదర్శులుగా ముందుకురావాలని సూచించారు. జిల్లాలో 86 వేల బంగారు కుటు-ంబాలను గుర్తించడం జరిగిందని, ఇప్పటికే దాదాపు 3,700 మంది మార్గదర్శులు ముందుకురావడం అభినందనీయమన్నారు. ఎఫ్ఎల్‌వో మహిళా పారిశ్రామికవేత్తలు.. సామాజిక దృక్పథంతో నిరుపేదలను ఆదుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధిలో తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఆశించిన ఫలితాల సాధనకు పీ4 విధానంలో భాగస్వాములై బంగారు కుటు-ంబాలకు ఆసరా అందించాలని కలెక్టర్ లక్ష్మీశ మహిళా పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎఫ్ఎల్‌వో ప్రతినిధులు స్పందిస్తూ తమ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో సమావేశాన్ని నిర్వహించి బంగారు కుటు-ంబాలను వ్యక్తిగతంగా, సంస్థ పరంగా ఎంపిక చేసుకొని అండగానిలిచేందుకు తమవంతు కృషిచేస్తామని తెలిపారు. పేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు పీ 4 విధానం ఎంతో వినూత్నమైనదని.. ఇందులో భాగస్వాములు కావడం తమవంతు బాధ్యతగా గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. ??సమావేశంలో ఎఫ్ఎల్‌వో - విజయవాడ సీనియర్ వైస్ ఛైర్‌పర్సన్ సుప్రియా మాలినేని, సెక్రటరీ సుమబిందు అట్లూరి, -టె-జరర్ తుల్జాభవానీ దేవినేని, జాయింట్ సెక్రటరీ దీప్తి చలసాని, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య పాల్గొన్నారు.

# బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**

హైదరాబాద్,జూలై23 : బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు బిఆర్ఎస్ మోకాలడ్డుతోందని విమర్శించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాము పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు భాజపా ససేమిరా అంటోందని.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చడం ఎందుకు సాధ్యం కాదన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీలో భాజపా ఎమ్మెల్యేలు ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు. బిల్లు ప్రతిపాదన దిల్లీకి చేరేసరికి ఎందుకు మాట మారుస్తున్నారో చెప్పాలన్నారు. భాజపా జాతీయ నాయకత్వం.. తమ అభిప్రాయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నోటితో పలికిస్తూ పలాయనం చిత్తగిస్తోంది. బీసీ బిల్లు కోసం పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం. ఈ నెల 25న జరగనున్న ఓబీసీల సదస్సులో రాహుల్ గాంధీ బీసీ గొంతు-కై- నిలవబోతున్నారు. బీసీ వ్యతిరేక పార్టీలైన భాజపా, భారత రాష్ట్ర సమితి నుంచి బీసీలంతా బయటకు రావాలని మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

**ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు**

**కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి**

**కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం**



హైదరాబాద్,జూలై23 : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు- అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు-వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు-పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు- ప్రభుత్వాన్ని, ఇటు- పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు-కుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు- చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్‌గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు- కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ-న్‌గా చేసేవే అనుకున్నాం. అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ-ఆర్ విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ- కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు- వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు-వేసే -టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు- రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# కంచగచ్చిబౌలి భూములపై విచారణ

**తదుపరి విచారణ 13కు వాయిదా**

న్యూఢిల్లీ,జూలై23 : కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రి÷-లపై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు- తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.

# సంపాదకీయం

## నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

## ఆక్రమణల తొలగింపులో అక్రమాలు



అసోంలో చేపడుతున్న తొలగింపు చర్యలు నైతికంగా సమర్థనీయం కాదు. చట్టపరంగా కూడా సమర్థించలేం. తగిన నోటీసు ఇచ్చి, సరైన విచారణలు, పునరావాసం లేకుండా ఎలాంటి తొలగింపులు చేపట్టలేమని సుప్రీంకోర్టు గతంలో పదేపదే పేర్కొంది. 1985లో ఓల్గా టెల్లిస్ వర్సెస్ బాంబే మున్సిపల్ కార్పొరేషన్ కేసులో రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే ప్రాథమిక హక్కులో భాగమే, జీవనోపాధి హక్కు అని కోర్టు స్పష్టం చేసింది. 2006 అటవీ హక్కుల చట్టం ఏళ్లుగా అడవులలో నివసించేవారి హక్కులకు స్పష్టంగా రక్షణ కల్పిస్తుంది. వారి సమస్యలు పరిష్కరించేవర కూ ఎలాంటి తొలగింపులు జరగరాదని ఆదేశిస్తుం ది. అసోం సర్కార్ మాత్రం క్రమబద్ధీకరణకు బదులు బుల్డోజర్లు, సాయుధ పోలీసుల సాయంతో ఖాళీ చేయించే మార్గాన్నే ఎన్నుకుంది. అసోంలో కొనసాగుతున్న తొలగింపు కార్యక్రమాలు పాలనాపరమైన, అభివృద్ధిని కాకుండా, రాజకీయ, వలసరాజ్యాల నాటి భూవిధానాలను గుర్తుచేస్తున్నాయి. ఇది ఆందోళనకరం. ఈ మధ్య గోల్పారా, ధుబ్రీ, దరంగ్, ఇతర జిల్లాలలో జరిగిన కూల్చివేతలు కేవలం భూపునరుద్ధరణకు సంబంధించినవే కావు. ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ భూమి తిరిగి స్వాధీనం చేసుకోవడం అన్న ముసుగులో బలహీనవర్గాలను, ముఖ్యంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలను లక్ష్యంగా చేసుకుని క్రమబద్ధంగా సాగిన దారుణాలు. దయ, కనికరం లేకుండా క్రూరంగా తొలగింపులు సాగాయి. ఎటువంటి నోటీసులు లేకుండా ఇళ్లు, స్కూళ్లు, మసీదులు, నివాసాలను కూల్చేయడం ద్వారా రాజ్యాంగ హక్కులు, మానవతా సూత్రాలను బేఖాతర్ చేశారు. అంతర్జాతీయ చట్టాలపట్ల భారతదేశ బాధ్యతను కూడా తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. మరీ దారుణం ఏమిటంటే, ఒక మతపరమైన సమర్థన. మొత్తం జనాభాను అక్రమ ఆక్రమణదారులు, బయట వ్యక్తులన్న సాకుతో కోతపెడుతున్నారు. ఇది దుష్టపాలనే కాదు, సంక్షేమ రాజ్యం అన్న సూత్రాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన రాజకీయ వ్యూహం. జులై 12 17 తేదీల మధ్య గోల్పారాలోని పైకాన్ రిజర్వ్ ఫారెస్ట్‌లో 2,500 పైగా నిర్మాణాలు కూల్చివేయబడ్డాయి. 1,080 కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు.– వీరిలో ఎక్కువ మంది దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్న బెంగాలీ సంతతికి చెందిన ముస్లింలు. భారీ పోలీసు బందోబస్తుతో ఇళ్లు, మసీదుల కూల్చివేతసాగింది. నిర్వాసితులు ప్రతిఘటించినప్పుడు పోలీసులు కాల్పులకు తెగబడ్డారు.ఈ ఘర్షణలో ఒకవ్యక్తి చనిపోగా, పలువురు గాయపడ్డారు. అన్యులు ఆక్రమించిన అటవీభూమిని విడిపించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ ప్రభుత్వం ఈ చర్యలను సమర్థించుకుంది. ధుబ్రి జిల్లాలో అధికారులు, సౌర, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల సాకు చెప్పి, వాటి కోసం ఈనెలారంభంలో దాదాపు 1,400 కుటుంబాలను అంటే దాదాపు పది వేలమంది ప్రజలను ఖాళీ చేయించారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (ఎఐయుడిఎఫ్)కు చెందిన ప్రతిపక్ష నాయకులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు భూమిని ఖాళీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకో, అభివృద్ధి కోసమో కాకుండా కేవలం కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ తొలగింపు విధానాన్ని అనుసరిస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. అలాగే, జూన్ నెలలో గోల్పారా జిల్లాలోని హసిలాబీల్ చిత్తడి నేలల్లోని 660కి పైగా కుటుంబాలను నిరాశ్రయులను చేశారు. జల్ జీవన్ మిషన్ కోసం ఇళ్లు, స్కూళ్లు, ప్రభుత్వం నిర్మించిన నీటి ట్యాంకులు, మౌలిక సదుపాయాలను బుల్డోజర్లతో కూల్చి వేశారు. తలదాచుకునే చోటు కరవైన ఆ కుటుంబాలకు పునరావాసం కల్పించలేదు. వారు ఇప్పుడు దుర్భర పరిస్థితుల్లో తాత్కాలికంగా వేసుకున్న గుడిసెల్లో నివసిస్తున్నారు. దరంగ్‌లోని సిపజార్ -ధల్పూర్ ప్రాంతంలో బహిష్కరణలతో తీవ్ర విషాదం నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన డ్రైవ్ 2021లో ఇద్దరు పౌరులను కాల్చి చంపడంతో విమర్శల పాలైంది. ప్రభుత్వం అపఖ్యాతి పాలైంది. 2024 మేలో మరో ఆపరేషన్ జరిగింది. ఫలితంగా మరో 400 కుటుంబాలకు గూడు లేకుండా పోయింది. పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి పోయాయి. నల్బరి, హహిలాభిల్, అశుధుబి వంటి జిల్లాలలో కూడా స్థానం భ్రంశం కథలు వెలుగులోకి వచ్చాయి. 2023– 2025 మధ్య గోల్పారా, ధుబ్రి, నల్బరీ జిల్లాలలో 8 వేలకు పైగా కుటుంబాలు నిర్వాసితులయ్యారని మానవహక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. కొన్ని వర్గాలను లక్ష్యాలను చేసుకుని ఈ తొలగింపులను చేపట్టినట్లు భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ కార్యకలాపాలను ఆక్రమణదారులను తొలగించే డ్రైవ్‌గా కలర్ ఇస్తున్నప్పటికీ, నిలువనీడ కోల్పోయిన జనం కథనాలు వేరేగా ఉన్నాయి. వీరిలో అత్యధికులు బెంగాలీ మాట్లాడే ముస్లింలు. వీరిలో చాలామందికి భూరికార్డులు ఉన్నాయి. దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. కానీ ఇతర వర్గాలనుంచి, ముఖ్యంగా హిందువుల నుంచి దశాబ్దాలుగా స్థిరపడినవారిని ఎక్కువగా తప్పించారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ నివాసులను అక్రమ ఆక్రమణదారులు అనీ, బయట వ్యక్తులు అని పదేపదే అంటారు.

## శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

### కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

శ్రీశైలం,జూలై23 : ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు–, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు– నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ–ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ–ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు– ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## నైట్ పార్క్ చేసిన బస్సు దగ్ధం

### నిప్పు పెట్టిన దుండగులు

మిర్యాలగూడ,జూలై23 :పార్కింగ్‌లో ఉన్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సుకు కొందరు దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్థరాత్రి చోటు– చేసుకుంది. మిర్యాలగూడ డిపోనకు చెందిన బస్సును రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో పార్కింగ్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్, కండక్టర్.. పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. నిప్పుపెట్టిన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఎవరు ఈ పనిచేశారన్నది పోలీసులు ఆరా తీస్తున్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

### ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం


ముంబై,జూలై23 : స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు.1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్షిణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం.ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.

## డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్

కామారెడ్డి,జూలై23 : పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్దిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా.. లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొ స్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

## మెండైన జీవితానికి రెండు భావనలు

నిజమైన యోగులు, అంతర్బుద్ధితో భగవంతుడిని దర్శించి అతని యందే ఏకత్వాన్ని పొంది, సమత్వ దృష్టితో సర్వ భూతాలనూ భగవంతుడిలో, భగవంతుడిని సర్వభూతాల్లోనూ దర్శిస్తారు. సమదర్శన (సమవర్తన కాదు) అలవడుతుంది. దీపానికి మసి ఎలాంటిదో మనసునకు ఆలోచనలు అలాంటివే. నిజమైన యోగులు, అంతర్బుద్ధితో భగవంతుడిని దర్శించి అతని యందే ఏకత్వాన్ని పొంది, సమత్వ దృష్టితో సర్వ భూతాలనూ భగవంతుడిలో, భగవంతుడిని సర్వభూతాల్లోనూ దర్శిస్తారు. సమదర్శన (సమవర్తన కాదు) అలవడుతుంది. దీపానికి మసి ఎలాంటిదో మనసునకు ఆలోచనలు అలాంటివే. ఆలోచనల జన్మస్థానాన్ని గమనించి, చెడు ఆలోచనలను అక్కడే నియంత్రించి, ప్రశాంతస్థితిని పొందిన వాని ఆలోచనలలో మసిలాంటి చెడు భావనలు పొడచూపవు. యోగయుక్తులైన వారి మనసులలో మైత్రి, కరుణ, సంతోషం, ఉపేక్షలు వెలుగు చూస్తాయి. మైత్రి అంటే సకల జీవుల పట్ల స్నేహభావన, ప్రేమ, దయను చూపడం. కరుణ అంటే ఇతరుల బాధలకు స్పందించి, వాటిని తగ్గించడానికి ప్రయత్నించడం. సంతోషం అంటే ఇతరుల సంతోషాన్ని చూసి ఆనందించడం. ఉపేక్ష అంటే సుఖదుఃఖాలు, మంచి చెడులు, లాభనష్టాలు లాంటి భౌతిక విషయాలపై సమతుల్యతను కలిగి ఉండి, వాటిపై మమకారం లేకుండా ఉండగలగడం. ఫలితంగా మనసు ప్రశాంతమై సమత్వాన్ని పొందుతుంది. సమదర్శన సాధ్యపడుతుంది. యోగ సాధనలో మనసుకు సున్నితత్వం, సహానుభూతి అలవడుతుంది. వ్యక్తిగత ఎదుగుదల, సమాజంతో సత్సంబంధాలు ఏర్పడటానికి వ్యక్తిలో సున్నితత్వం, సహానుభూతులు అవసరం. భావోద్వేగాలను అదుపు చేసుకోవడం, సమాజాన్ని అవగాహన చేసుకోవడం సున్నితత్వం. దీని కారణంగా తప్పు జరిగినప్పుడు క్షమాపణ చెపుతూ, ప్రవర్తనను సరిచేసుకోవడానికి ప్రయత్నిస్తాం. ఇతర జీవుల కష్టసుఖాలలో, భయాలలో, వారి జీవన పరిధులలో అనుబంధాన్ని పెంచుకుంటాం, ఆత్మీయతను పంచుకుంటాం. తద్వారా ప్రపంచంతో పటిష్ఠమైన అనుబంధాలు ఏర్పడుతాయి. ఇతరులు చెప్పేది శ్రద్ధగా వినడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, ఇతరులతో ఆత్మీయతను పంచుకోవడం, పెంచుకోవడమే సహానుభూతి. దీనివల్ల సకల జీవులను ఒకటిగా కలిపే మానవత్వమనే బంధం పరిమళిస్తుంది, సమాజంతో సంబంధాలు పెరుగుతాయి.



ఆధ్యాత్మికం

# విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## ◆ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (హైదారాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, క్లాస్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. వంటకు ఉపయోగించే కూరగాయలు, పప్పులు, మాంసం నాణ్యత పాటించాలని అన్నారు. ఏదేనిన సమస్య ఏర్పడితే వెంటనేపై అధికారులకు సమాచారం అందించాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గురుకుల పాఠశాలలో కూరగాయలు నిల్వ ఉంచడానికి ప్రత్యేక ర్యాక్ లు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగుల హాజరు నమోదు రిజిస్టర్, ఎలాంటి జబ్బులతో ఆసుపత్రికి వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలందిస్తేనే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ల్యాబ్, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన వారి వివరాలు వెంటనేపై అధికారులకు తెలుపాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సి న ముదస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యాధులు. ప్రబలిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీల్ కుమార్, ఇంచార్జి డిఎంహెచ్ఓ డా శ్రీదేవి, ఆసుపత్రి వైద్యులు డా హిమబిందు, తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్ధవంతంగా నిర్వహించాలి

## ◆ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (హైదారాబాద్ న్యూస్):** రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు కల్పన పరిశీలనకు ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల మరియు హాస్టల్ లో వసతులు పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించబడిన రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలించి, వసతులు సౌకర్యాలు కల్పనపై సమగ్ర సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా త్వరలో ప్రిన్సిపాల్స్ మరియు ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అందువల్ల ప్రత్యేక అధికారులు తప్పని సరి వారికి కేటాయించిన రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, వారి ఫీడ్‌బ్యాక్‌ను అందచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.





# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ◆ అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608 ◆ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (హైదారాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పొంగుతున్న వాగులు, చెరువులు, నదిలోకి వెళ్ళొద్దని తెలిపారు. సెల్ఫీలు, రీల్స్ చేయడానికి వెళ్ళొద్దని పటిష్ట పర్యవేక్షణ చేయాలని అనుమతి లేదని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. వర్షంలో విద్యుత్ సబ్ స్టేషన్లు, సెల్ టవర్లు, చెట్ల కింద నిలబడరాదని విద్యుత్ ప్రమాదం జరిగే ఆవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు తదితర వాటిని తాకరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా చెట్లు కొమ్మలు, వాహనాలు, భవనాలపై విద్యుత్ తీగలు పడే ప్రమాదం ఉండడంతో అలాంటి ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రెయినేజీ, నాలాలు పొంగిపొర్లే ప్రాంతాలు, వరద పారుతున్న సందర్భాలలో పిల్లలను వెళ్లకుండా నియంత్రణ చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. వాగులు, వంకలు, చెరువుల వద్దకు పిల్లలు, పెద్దలు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పశిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సహాయం కోసం లేదా ఏవైనా సమస్యలు ఎదురైతే ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9030632608కు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు పిడుగు పడే సమయాల్లో జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కారుమబ్బులు కమ్ముకుని, భారీ శబ్దాలు, కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు, శబ్దాలు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పిడుగుపాటుకు ప్రజలు, పశువులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉండే వారు పిడుగుపాటుకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక కుండా ఇంటిపట్టునే ఉండాలని తెలిపారు. పిడుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా



ఉండాలని సూచించారు. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదని, భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలని అన్నారు. పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉంటుంది కాబట్టి ముడుచుకుని కూర్చోవాలన్నారు. మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుందని వివరించారు. స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలని, షవర్ స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదని, ఇంటి తలుపులు, కిటికీలను మూసి ఉంచాలన్నారు. ఎక్కువగా పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే కార్మికులు, నీటి గొట్టాలు బిగించే సిబ్బంది, విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని జాగ్రత్తలు పాటించి ప్రాణాపాయం నుండి బయట పడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

# వసతి గృహాల బాట పట్టిన ప్రత్యేక అధికారులు

## ◆ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పరిశీలన ... ◆ జిల్లా కలెక్టర్‌కు నివేదిక





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 (హైదారాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు బుధవారం ప్రత్యేక అధికారులు హాస్టళ్లను సందర్శించారు. విద్యార్థులకు భోజనం, ఉండేందుకు వసతి, హాస్టల్ శుభ్రత, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు హాస్టల్ వంటగదులు, భోజన క్రమం, ఆరోగ్య నిబంధనలు, హాజరు పట్టికలు, మరుగుదొడ్లు, మంచినీటి పరిస్థితిని పరీక్షించారు. అవసరమైన మార్పులు, మెరుగుదలలపై వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నారు. ప్రతి వసతి గృహం విద్యార్థులకు సురక్షితంగా, ఆరోగ్యంగా, శుభ్రంగా విద్యాభ్యాసానికి అనువుగా ఆహ్లాదకరంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు మూకుమ్మడిగా హాస్టళ్ల బాట పట్టారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.

# గుండెకు మేలు చేసే ఉల్లి కాడలు..

## రక్తప్రసరణ సజావుగా సాగాలంటే వీటిని తినాల్సిందే




ఉల్లిపాయలో అనేక సుగుగుణాలు ఉంటాయి. అందుకే ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదనే నానుడి ప్రజాజీవనంలో స్థిరపడి పోయింది. ఉల్లిపాయలే కాదు ఉల్లి కాడలు కూడా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రతి మార్కెట్‌లో ఉల్లి కాడలు తక్కువ ధరకే లభ్యమవుతుంటాయి. ఉల్లి కాడలను ఇతర కూరగాయలతో కూడా జోడించి వంటలు చేయొచ్చు. ఆకర్షణీయంగా కనిపించడమేకాకుండా రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం..ఉల్లి కాడలు హృద్రోగులకు, వృద్ధులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉల్లి కాడల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీన్ని కూరలో వేసుకుని తింటే గుండె జబ్బులు తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అలాగే ఉల్లి కాడల్లో ఉండే క్వెర్సెటిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ యాంటీఆక్సిడెంట్ ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. అలాగే గుండె జబ్బుల వంటి తీవ్రమైన సమస్యల నుంచి ఉపశమనం పొందుతుంది. ఇందులో విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ ధమనులను ఆరోగ్యంగా ఉంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఉల్లి కాడలను తినడం వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అంటే, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటే, దానిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో అధికంగా సల్ఫర్ ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీర నొప్పిని తగ్గిస్తాయి. నిత్యం ఉల్లి కాడలను ఆహారంలో భాగంగా తీసుకుంటే శరీరంలో రక్తప్రసరణ సజావుగా జరుగుతుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

# అంత డేంజరా..? ఫ్రిజ్‌లో పెట్టిన పుచ్చకాయ తింటే.. శరీరంలో ఏమవుతుందంటే..!



సమ్మర్ సీజన్ మొదలైంది. ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10దాటిందంటే.. సూర్యుడు ప్రతాపం మొదలవుతుంది. ఇంట్లోంచి బయటకు అడుగు పెట్టామంటే.. చాలు ఉక్కపోత చెమట పట్టడం సహజం. బయటకు వెళ్లాక బట్టలన్నీ చెమటతో తడిసిపోతున్నాయి. మన శరీరం నుండి పోషకాలు కోల్పోవడమే దీనికి కారణం. అయితే దీన్ని బ్యాలెన్స్ చేసేందుకు చాలామంది వేసవిలో పుచ్చకాయ ఎక్కువగా తింటుంటారు. పుచ్చకాయలో లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, అమినో యాసిడ్స్ అధికంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కూడా ఈ పండు బాగా ఉపయోగపడుతుంది. ఇందులో క్యాలరీలు చాలా తక్కువ కాబట్టి, ఈ పండును తీసుకోవడం వల్ల మన పొట్ట ఎక్కువ సమయం నిండుగా ఉంటుంది. ఈ పండు వేసవిలో ఎండ వేడిమి నుండి మన శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అలాగే ఇందులో 92శాతం నీరు ఉంటుంది. కాబట్టి ఇది మన శరీరానికి ఎక్కువ వాటర్ కంటెంట్ అందిస్తుంది. తాజా పుచ్చకాయలో సిట్రులిన్ అనే ముఖ్యమైన అమైనో ఆమ్లం ఉంటుంది. ఈ సిట్రులైన్ నైట్రిక్ ఆక్సైడ్ 6 ను ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా రక్తపోటు అదుపులో ఉంటుంది. పుచ్చకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా, పుచ్చకాయ శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రిస్తుంది. డైటింగ్ చేసేవారికి కూడా పుచ్చకాయ చాలా మంచిది. కానీ కొందరు పుచ్చకాయను రిఫ్రిజిరేటర్ లో ఉంచి తింటారు. కానీ ఇలా చేయడం వల్ల పోషక విలువలు తగ్గుతాయని మీకు తెలుసా..సాధారణంగా కొంతమంది మార్కెట్ నుండి పండ్లను కొనుగోలు చేసి ఇంటికి తెచ్చిన తర్వాత వాటిని ఫ్రిజ్‌లో ఉంచుతారు. అయితే పండ్లను కోసి ఫ్రిజ్‌లో ఉంచే అలవాటు ఉంటే మాత్రం వెంటనే దానిని వదిలేయండి. ముఖ్యంగా పుచ్చకాయను ఫ్రిజ్‌లో పొరపాటున కూడా పెట్టకూడదు. పుచ్చకాయను రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం కంటే గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మంచిదని పరిశోధనలు చెబుతున్నాయి. ఎంత ఎండలోనైనా పుచ్చకాయ చాలా చల్లగా ఉంటుంది. తినడానికి రుచికరమైనది. కానీ కట్ చేసిన పుచ్చకాయను ఫ్రిజ్ లో ఉంచితే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. సాధారణంగా కోసిన పుచ్చకాయపై బ్యాక్టీరియా పెరగడం ప్రారంభమవుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం.

# నేలపై పడుకుంటే ఇన్ని లాభాలా..? తెలిస్తే బెడ్‌కు గుడ్ బై చెప్పేస్తారు..!



కాలం మారింది.. దాంతో పాటుగానే ప్రజల జీవన విధానాలు మారిపోతున్నాయి. సౌకర్యాల విషయానికి వస్తే చాలా మంది ప్రజలు లగ్జరీ లైఫ్ కోసం పరుగులు పెడుతున్నారు.కానీ నేటికీ నేలపై పడుకునే పాత సంప్రదాయం ఇప్పటికీ సరైనదని మరోసారి నిరూపించబడింది ఈ ఆధునిక యుగంలో అందరూ మంచాలు, సుతిమెత్తటి బెడ్‌లను వాడుతున్నారు. కానీ, అలాంటి మంచాన్ని వదిలి నేలపై పడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసా..? ఆ లాభాలు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. నేలపై పడుకోవడం వల్ల కలిగే అసంఖ్యాక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేల మీద పడుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం: మనస్తత్వవేత్తలు నేలపై పడుకోవడం వల్ల శరీరం రిలాక్సేషన్, నేలతో అనుబంధం ఏర్పడుతుందని అంటున్నారు. నేలపై పడుకోవడం వల్ల శరీర భంగిమ సరైన రీతిలో ఉంటుంది. అదే బెడ్‌పై పడుకున్నప్పుడు మనం నిద్రించే సమయంలో కుంగి ఉంటాయి. ఇది అసౌకర్యాన్ని కలిగిస్తుంది. నేలపై పడుకోవడం వల్ల వెన్నెముక నిటారుగా ఉంటుంది. మనం నేలపై పడుకున్నప్పుడు మన శరీరం పూర్తిగా రిలాక్స్ అవుతుంది. మనం పూర్తి విశ్రాంతి తీసుకుంటాము. ఇది వెన్నునొప్పిని తగ్గిస్తుంది. వెన్నెముకపై ఒత్తిడి తగ్గించుకునేందుకు పిల్లోను వాడుకోవచ్చు. నడుము భాగంలో పలుచని పిల్లోను పెట్టుకుని నిద్రించాలన్నది వైద్యుల సూచన. నేలపై పడుకోవడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలు: నేలపై పడుకోవడం వల్ల మన శరీరానికి కావలసిన సహజమైన విశ్రాంతి లభిస్తుంది. ఇది మన వీపును నిటారుగా ఉంచుతుంది. కండరాలను రిలాక్స్ చేస్తుంది. మీరు ఫ్లాట్ ఫ్లోర్‌లో పడుకున్నప్పుడు, మీ మనస్సులోని ఆందోళనలు కూడా తగ్గుతాయి. నేటి బీజీ లైఫ్ అత్యధిక ఒత్తిడితో కూడిన యుగంలో నేలపై నిద్రపోవడం మనల్ని ప్రకృతికి దగ్గర చేస్తుంది. భూమితో అనుసంధానం చేయడం ద్వారా మనం మరింత సమతుల్యత, ప్రశాంతతను పొందవచ్చు. నేలపై పడుకోవడం వల్ల మంచి నిద్రపడుతుంది. అదే విధంగా నిద్రలో సహజ శరీర కదలిక ఉంటుంది. పరుపులు, దిండ్ల ఒత్తిడి ఉండదు. మంచి రక్త ప్రసరణ ఉంటుంది. వేసవిలో నేలపై పడుకోవడం వల్ల శరీరానికి కాస్త చల్లగా అనిపిస్తుంది. నేల చల్లదనానికి, శరీర ఉష్ణోగ్రత నెమ్మదిగా తగ్గిపోతుంది. దీనివల్ల మరింత గాఢంగా నిద్ర పోవచ్చు. అంతేకాదు, చాలా మంది ఆఫీసు, ఇంటి పనితో అలసిపోతుంటారు. బాడీ పెయిన్స్ తో బాధ పడుతుంటారు. ఆ పెయిన్స్ ఉన్న వారు బెడ్ కి గుడ్ బై చెప్పి నేల మీద పడుకోవడం అలవాటు చేసుకోండి. ఆ హాయిని మీరు ఆస్వాదిస్తారు.

## భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా విత్తనాలు ఎరువుల దుకాణంలో పోలీసుల తనిఖీలు..





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 23,( హైదరాబాద్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు, తాసిల్దార్ లతో సంయుక్తంగా ఏర్పడి జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న విత్తన ఎరువుల దుకాణంలో, ఎరువుల స్టాక్ పై తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఎరువుల సంచులపై ఉన్న లేబుల్ తో పాటు లేబుల్లో ఉన్న వివరాలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోదాములలో నిలువ ఉంచిన విత్తన సంచుల ఎరువుల వివరాలను సేకరించారు. లైసెన్స్ వివరాలను అలాగే ఎరువుల సంచులను సరఫరా చేసిన కంపెనీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫెర్టిలైజర్స్ షాప్ లపై ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సై లు, ఎమ్మార్వో లు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై తహసిల్దార్‌కి వినతిపత్రం



**కాటారం జులై 23( హైదారాబాద్ న్యూస్):** ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాటారం మండల తహశీల్దార్ నాగరాజు కి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యుఎస్ పిఎస్ జిల్లా నాయకులు బొల్లం సతీష్, అజ్మీరా లక్ష్మణ్ నాయక్, బానోతు రాజు నాయక్, క్యాతం శ్రీధర్ పాల్గొన్నారు,

## జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి



శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. అందుకే జున్నును ప్రోటీన్ 'పవర్‌హౌస్'గా పరిగణిస్తారు. అమెరికన్ ఫుడ్ డేటా సెంటర్ ప్రకారం.. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది అధిక బలహీనత, అలసట కలిగిస్తుంది. రోగి ఇటువంటి స్థితిలో జున్ను తింటే, త్వరగా కోలుకుంటాడని నిపుణులు అంటున్నారు. ఈ రోజుల్లో అధిక మంది ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. కాలేయ కణాలలో కొవ్వు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది. ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అందుకే ఇన్ని ప్రయోనాలు ఉన్న జున్నును ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు.

# మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

### ◆ భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు







**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 23,( హైదరాబాద్ న్యూస్):** మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం సాయంత్రం భూపాలపల్లి బస్టాండ్ లో డిపో మేనేజర్ ఇందూ అధ్యక్షతన నిర్వహించిన మహాలక్ష్మీ పథకం సంబురాల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకమని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టీసీ బస్సులల్లో ఇప్పటి వరకు మహిళలకు 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ విలువ రూ.6700 కోట్లుగా నమోదైందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉచిత బస్సు పథకం కోసం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి నిధులు విడుదల చేస్తోందన్నారు. ఒక్క మన భూపాలపల్లి డిపోలోనే 1,44,72,000 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఆర్టీసీకి మహాలక్ష్మీ ఆదాయం రూ.73,83,43,000 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ సనోతోపేతమైన చొరవ వల్ల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ చార్జీల డబ్బులు కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఆర్థిక భారం తగ్గిందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల అవసరమైన ప్రదేశాలకు ఒక్క.రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా తీసుకున్న కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి బస్సుతో మీ ప్రయాణం ఆనందదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భూపాలపల్లి నుండి దూదేకులపల్లి గ్రామానికి వయా కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం మీదుగా బస్సు సర్వీసును ఆర్టీసీ డీఎంతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్సులో బాంబులగడ్డ వరకు ఆర్టీసీ డీఎం ఇందూ, జిల్లా ఆర్టీఐ మెంబర్ సుంకరి రామచంద్రయ్య, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల కిచెన్లలో నిఘా నేత్రాలు

- ◆ లోకల్ బాడీలతో కమిటీ త్వరలో మార్గదర్శకాలు.. ◆ రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్లు ప్రతి నెలా నివేదికలు..
- ◆ సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం ◆ ప్రత్యేక టీమ్ గురుకులాలను మానిటరింగ్




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జులై 23,( హైదరాబాద్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల కిచెన్లలో ఇక నుంచి అత్యాధునికమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చినట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో ఈ కెమెరాలను ఫిట్ చేయనున్నారు. ఇప్పటికే గురుకులాల సెఫ్టీలో భాగంగా ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, నేరుగా కిచెన్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని సీఎం సూచించినట్లు సమాచారం. దీంతో పాటు అడిషనల్ కలెక్టర్లు, స్థానిక నేతలు, అధికారులతో కమిటీ వేయాలని ప్రభుత్వం సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్ర భుత్వం త్వరలోనే కలెక్టర్లకు జారీ చేయనున్నది. వానాకాలం సీజన్ షురూ కాగానే రెగ్యులర్గా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు ప్రభు త్వాన్ని ఇరకాటంలో పడేస్తున్నాయి. గతంలోనూ జరిగినప్పటికీ, సోషల్ మీడియా ప్రభావంతో ఇప్పుడు మరింత ఎక్కవగా పబ్లిక్ లో చర్చ జరుగుతున్నది. హాస్టల్స్, గురుకులాల్లోని ఘట నలతో ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వంపై ఎటాక్ చేస్తున్నాయి. దీంతోనే ఫుడ్ పాయిజన్ ఘటనల ను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం, స్పష్టమైన యాక్షన్ ప్లాన్, సెక్యూరిటీమెజర్స్ తో ముందుకు సాగాలని భావిస్తున్నది. స్పష్టమైన ఆధారాలను పసిగట్టేందుకు కిచెన్లలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏ గురుకులాల్లోని కిచెన్లలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. సహజంగానే ఆ అవసరం కూడా ఉండదు. కానీ, ఈ దఫా తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిందేనని సీఎం నుంచి ఆదేశాలున్నాయి. ఈ కెమెరాలు ఏర్పాటు వెనక బలమైన కారణం ఉన్నదనే విషయాన్ని అధికారులు చెప్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రత్యేక రిపోర్టు కూడా ఉన్నట్లు వివరిస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి వరుసగా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయి. గత ఏడాదిలోనూ ఎక్కువగానే సంభవించాయి. దీంతో ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని ఘటనపై వివిధ రూపాల్లో సీక్రెట్ ఎంక్వయిరీ చేసింది. పూర్తి స్థాయిలో స్టడీ చేసిన తర్వాత ప్రభుత్వానికి పలు అనుమానాలు తలెత్తాయి. ఆ తర్వాత మరోదఫా విచారణ తర్వాత ఫుడ్ పాయిజన్లలో కుట్ర కోణం దాగినట్లు ప్రాథమికంగా అంచనా వేసింది. గతంలో గురుకులాలకు బాస్ గా ఉన్న అధికారికి ఫేవర్గా ఉన్న కొంత మంది ఎంప్లాయిస్ ఈ పాయిజన్ కారణమవుతున్నారనే అనుమానాలు సర్కార్లో ఉన్నాయి. దీంతోనే ఇలాంటివి పున రావృతం కాకుండా, ఒక వేళ చేసిన స్పష్టమైన ఆధారాలను పసిగట్టేందుకు కిచెన్లలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నుంచి స్ట్రిక్ట్ ఆదేశాలున్నాయి. ఆయా సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అక్కడి నుంచి ప్రత్యేక టీమ్ గురుకులాలను మానిటరింగ్ చేయనున్నాయి. ఎన్ ఐఎన్తో సంస్థ అధికారులకు ట్రైనింగ్..? ఇక నుంచి ఫుడ్ పాయిజన్లు జరగకుండా గురుకులాలపై ఎన్ ఐఎన్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్) కూడా ఫోకస్ పెట్టనున్నది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఎన్ ఐఎన్కు ప్రపోజల్ వెళ్లింది. ఆ సంస్థ అధికారులు కూడా సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాల పరిస్థితిని ఎన్ ఐఎన్ అధికారులు సైతం పరిశీలించనున్నారు. ఆ తర్వాత స్టాఫ్కు ట్రైనింగ్, డైట్ షీట్ రూప కల్పన వంటివి చేయనున్నారు. స్టాండర్డ్ ప్రోటోకాల్ ఆపరేషన్(ఎస్ వోపీ) ని కూడా సూచించనున్నారు. తప్పనిసరిగా ఫాలో అవ్వాలని ఆదేశాలివ్వనున్నారు. ఇక ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు కూడా సిక్రెట్ రెయిడ్స్ చేయనున్నారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ సేకరించి టెస్టులు నిర్వహించనున్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకునేలా యాక్షన్ ప్లాన్ కూడా రెడీ అవుతున్నది. మరోవైపు అడిషనల్ కలెక్టర్లు కూడా గురుకులాల్లో ఒక పూట భోజనం అనే కార్యక్రమాన్ని ఇంప్లిమెంట్ చేయనున్నారు. అడిషనల్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ నిత్యం ఆహారాన్ని చెక్ చేయనున్నది. ప్రభుత్వానికి ప్రతి నెల అధికారులు రిపోర్టులు పంపించాలని తెలిపినట్టు సమాచారం..

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంతాలను, నది వరదను చూడడానికి వెళ్లకూడదు. - అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు
- అత్యవసర సమయంలో డయల్ 100 - లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712658129 నంబర్
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 23 హైదారాబాద్ న్యూస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మరో 3 రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలెవ్వరూ లోతట్టు ప్రాంతాలను, చెరువులు, కుంటలను గోదావరి, మానేరు నదులను చూడడానికి వెళ్లకూడదని, వెళితే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 87126 58129 ను సంప్రదించవలసిందిగా సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ముఖ్య సూచనలు పాటించాలని జిల్లా ఎస్పి కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు. వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసంలో ఉండరాదని ప్రజలను కోరారు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావం ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్





**కూకట్పల్లి జూలై 23 :** ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గం, కూకట్పల్లి డివిజన్ లోని ఏ వి బి పురం, అల్లాపూర్ డివిజన్ లోని వివేకానందనగర్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్ నగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లలోని దేవాలయాల్లోని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తొట్టెల ఊరేగింపు, ఘటాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో పాటు నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మేకల రమేష్, రమణ, సుదర్శన్, శివ చౌదరి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



**ముత్తారం.జులై.23.:** ముత్తారం మండలంలో నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి బుధవారం ఎంపీడీవో సురేష్,ఎస్సై నరేష్ తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల యొక్క ఖర్చులు తగ్గించేలా తాపీ మేస్త్రీలతో మాట్లాడుతామని అన్నారు.ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఇటుకను కూడా తక్కువ ఖరీదుతో వచ్చేలా ప్రణాళిక చేశామన్నారు.ప్రభుత్వం ఇచ్చిన కొలతల ప్రకారమే నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్, ఎంపీడీవో సురేష్ పాల్గొన్నారు.

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్



**ముత్తారం.జులై.23.:** ముత్తారం మండలంలో మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాల్వశ్రీరాంపూర్ మండలం ఇదులాపూర్ గ్రామానికి చెందిన చొప్పరి సదానందం గత కొంత కాలంగా పారుపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను వేదిస్తున్నాడని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు ఏసిపి మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టిన అనంతరం రిమాండ్ కు తరలించారు.ఎసిపి వెంట ముత్తారం ఎస్సై గోపతి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతతో పాటు జీతాలు ఇవ్వాలి

### - గ్రామపంచాయతీ ఆపరేటర్లు



**ధర్మారం, జూలై 23:** ఉద్యోగం రీత్యా భద్రత కల్పించి మూడు నెలల జీతాలు అందించాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించిన గ్రామపంచాయతీ ఆపరేటర్లు పెద్దపెల్లి జిల్లా అన్ని మండలాల గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఆపరేటర్లు యొక్క మూడు నెలల జీతాలు వెంటనే విడుదల చేయుటకు మరియు ఉద్యోగ భద్రత కల్పించుటకు కోరుతూ అన్ని మండలాల్లోని మండల పంచాయతీ అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జిల్లా పంచాయతీ అధికారి (ఇంచార్జి) జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించిన ఈ పంచాయతీ ఆపరేటర్లు ఈ సందర్భంగా అధికారులు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు
- సబ్బితం జలపాతం అభివృద్ధికి 6 కోట్లు మంజూరు
- సబ్బితం పర్యాటకులకు తీరనున్న కష్టాలు





**పెద్దపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తూ పెద్దపల్లి నియోజకవర్గంలోని సబ్బితం గట్టు సింగారం గ్రామంలోని జలపాతం అభివృద్ధికి పర్యాటక శాఖ రూ. 6 కోట్లు మంజూరు చేసిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు తెలిపారు.పెద్దపల్లి శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత సబ్బితం జలపాతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరచడానికి ఆ జలపాతాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అధికారులతో కలిసి కలియ తిరిగారు. ఆ క్రమంలో సబ్బితం జలపాతం వద్ద పర్యాటకులు పడుతున్న ఇక్కట్లను తీర్చడానికి ఎమ్మెల్యే విజయ రమణ రావు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ?6 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. గతంలో ఎంతో మంది ఎందరో ప్రజా ప్రతినిధులు సబ్బితం జలపాతాన్ని సందర్శించి దానిని అభివృధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి పబ్బం గడిపారని ఎమ్మెల్యే విజయ రమణ రావు ప్రకటనలో తెలిపారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలో సబ్బితం గట్టు సింగారం జలపాత అభివృద్ధి కోసం 6 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి మరియు నిధులు మంజూరుకు సహకరించిన జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్య రహిత డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- కార్పోరేటర్ నార్నె శ్రీనివాసరావు





**కూకట్పల్లి జూలై 23 :** అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజీలేని కృషి చేస్తున్నటు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గడ్డ వద్ద మంజీరా నీరు, డ్రైనేజ్ తో కలసి అపరిశుభ్రంగా నీటి సరఫరా అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తున్నందున, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి సిబ్బందితో కలసి సమస్యను పరిశీలించారు. లీకేజీ నివారణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ, మంజీరా నీరు, డ్రైనేజ్ తో కలసి అపరిశుభ్రంగా నీరు సరఫరా అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తున్నందున, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి సిబ్బందితో కలసి, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులను తీసుకుని వెంటనే సమస్యను పరిష్కరించాలని చెప్పడం జరిగింది అని, అలాగే ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రియాంక, డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు

- 4,30,800 రూపాయల విలువగల ఆర్చరీ కాంపౌండ్ బో పంపిణీ
- ఆర్చరీ క్రీడాకారుడికి కాంపౌండ్ బో అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతుడైన ఆర్చరీ క్రీడాకారుడు తానిపర్తి యశ్వంత్ కు 4,30,800 రూపాయల విలువ గల అంతర్జాతీయ స్టాండర్డ్ తో కూడిన కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన దానిపర్తి యశ్వంత్ ఆర్చరీలో పోటీలలో పాల్గొనేందుకు తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థి దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ 4 లక్షల 30 వేల 800 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థి భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారుడుగా ఎదగాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలని తద్వారా పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల అనుమతి కోసం చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్పల్లి జూలై 23 :** భవన నిర్మాణాల కోసం కావలసిన అన్ని అనుమతులు ఉన్నా వాటి నిర్మాణానికి అనుమతించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి బుధవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ని కలిసి విజ్ఞప్తి చేశారు. కెపిహెచ్బి డివిజన్ లోని వసంత్ నగర్, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ, భగత్ సింగ్ నగర్, ఫేస్ (1), (2), సర్దార్ పటేల్ నగర్, సిబిసిఐడి కాలనీ, మొదలగు ప్రాంతాల్లో భవన నిర్మాణాలు అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని, వీరు ఎల్ ఆర్ ఎస్, ఇతర అన్ని అనుమతులు ఉన్నా ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతి ఇవ్వకపోవడం ప్రజల్ని ఇబ్బంది పెట్టడమేనని, దీనిపై ఇదివరకు కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించామని, త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి అనుమతులకు మార్గం సుగమం అయ్యేటట్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్పెషల్ సీమ చింతకాయలు..

## ఎక్కడైనా కనిపిస్తే అసలు వదలకండి.. తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..





సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్- సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి. చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్-ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. అలా బరువు తగ్గాలనుకునేవారికి సీమచింత మంచి ప్రత్యామ్నాయం. గర్భిణీలు, బాలింతలు వీటిని తినకుండా వుండటమే మంచిదని చెబుతున్నారు. వగరుగా వుండే చీమచింతకాయలు తింటే గొంతు పట్టుకుంటుంది కనుక వాటిని తినకూడదని చెబుతున్నారు.

## కాకతీయ విశ్వవిద్యాలయం ఏబీవీపీ సెక్రటరీగా మేకల జ్ఞానేశ్వర్



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా యువతకు గర్వకారణంగా నిలిచిన ఘనత కాకతీయ విశ్వవిద్యాలయం ఏబీవీపీ యూనివర్సిటీ సెక్రటరీగా మేకల జ్ఞానేశ్వర్ (పెద్దపల్లి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర న్యాయకత్వానికి విశ్వవిద్యాలయ నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,నా సామర్థ్యంపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి నాయకుడికి మరియు నన్ను అన్ని వేళలా ప్రోత్సహించిన విశ్వవిద్యాలయ సీనియర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది నా వ్యక్తిగత విజయంగా కాకుండా, ప్రతి సామాన్య విద్యార్థి ఆశయాలకు నిలిచిన విజయంగా భావిస్తున్నానని, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, విద్యార్థి సంక్షేమం కోసం ఏబీవీపీ సిద్ధంగా ఉంటుందని, ఏబీవీపీ అనేది ఒక భావజాలం అని విద్యార్థి హక్కుల కోసం ఎంతటి పోరాటాల కైనా సిద్ధంగా ఉంటుందని,క్లాస్ రూమ్ లో కూర్చొనే విద్యార్థి నుంచి ఎదురులేని సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ భరోసాగా నిలవాలన్నదే నా లక్ష్యమని పేర్కొన్నారు. ఆత్మగౌరవం కోల్పోతున్న విద్యార్థులకు న్యాయం చేకూర్చే మార్గంలో నా ప్రతి అడుగు పోరాటపూరితమేనని, నిరుద్యోగం, ఫీజుల భారం, హాస్టల్ సమస్యలు, అకడమిక్ లోపాలు' వంటి అనేక అంశాలపై మా ఉద్యమం నిరంతరం సాగుతుందని ఈ బాధ్యతను నిబద్ధతతో నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నానని జ్ఞానేశ్వర్ తెలిపారు. యూనివర్సిటీ సెక్రెటరీగా ఎన్నికైన మేకల జ్ఞానేశ్వర్ కు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, యూనివర్సిటీ ఇన్చార్జి నిమ్మల రాజేష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## పోచంపల్లి ఆదర్శ విద్యార్థినిలకు కలెక్టర్ ప్రశంసలు



**మానకొండూర్, జూలై 23,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం విజవంతమైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో పాల్గొని మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలవగా బుధవారం జిల్లాకేంద్రంలో కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థినిలను అభినందించి ప్రశంసలను అందజేశారు.

## నేడు తిమ్మాపూర్ మండల బిజెపి సన్నాహక సమావేశం



**తిమ్మాపూర్, జూలై 23,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని ఒ ఫంక్షన్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలపై గ్రామాల్లోని రాజకీయ పరిస్థితులు, సానుకూల అంశాలతో పాటు ప్రజలేదుర్కొంటున్న పలు సమస్యలపై నిర్వహించాల్సిన నిరసన కార్యక్రమాలపై చర్చించేందుకు ప్రతీ గ్రామంలో పోటీ చేసే బిజెపి ఆశావాహులు, కార్యకర్తలు తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి పరిశీలకులుగా ఎన్నికల సన్నాహక సమావేశ మండల కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

## బాదం పప్పు నానబెట్టి తింటే మంచిదా? లేదంటే పచ్చిగా తింటే మంచిదా?



చాలా మందికి రోజూ ఉదయాన్నే నానబెట్టిన బాదంపప్పు తినడం అలవాటు. అయితే బాదంపప్పు నానబెట్టి తింటే మంచిదా.. లేదంటే అలాగే పచ్చిగా తింటే మంచిదా అనే సందేహం కూడా చాలా మందిలో ఉంటుంది. బాదంపప్పు తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. కానీ మీరు సరైన పద్ధతిలో తింటేనే ప్రయోజనాలు పొందవచ్చు. కాబట్టి బాదంపప్పును పచ్చిగా తినాలా? నానబెట్టి ఎలా తినాలా అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.. బాదంలో విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా బాదంలో కాల్షియం, ఫాస్పరస్ కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి పోషకాలను అందిస్తాయి. బాదం పప్పును ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే ప్రయోజనాలు పొందవచ్చు. ఇందుకోసంరాత్రి పడుకునే ముందు కొన్ని బాదంపప్పులను నీళ్లతో వేసి నానబెట్టాలి. తర్వాతవాటిని తొక్క తీసి ఉదయం పూటా ఖాళీ కడుపుతో తినాలి. అలాగే బాదంపప్పును స్నాక్‌గా కూడా తినవచ్చు. పచ్చి వాటి కంటే నానబెట్టిన బాదం శరీరానికి ఎక్కువ మేలు చేస్తుంది. అలాగే బాదం షేక్ చేసి కూడా తాగొచ్చు. కానీ బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు పెరగడానికి దారితీయవచ్చు. అందుకే వీటిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి.నట్ఎలర్జీ ఉన్నవారు వాటిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఎలర్జీ ఉన్న వారు వీటికి దూరంగా ఉండటం బెటర్.

## చేపల వేటకు వెళ్ళి ఇద్దరు మృతి



**తిమ్మాపూర్, జూలై 23,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని మానేరునదిలో బుధవారం చేపలు పట్టేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కరీంనగర్ పట్టణానికి చెందిన సయ్యద్ రిజ్వాన్ (20), సయ్యద్ సర్వర్ (55), మహమ్మద్ ఇసాన్ (33)అనే ముగ్గురు మానేరు నదిలో చేపలు పడుతుండగా రిజ్వాన్,సర్వర్ లు ప్రమాదవశాత్తు నిట మునిగి మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి మృతుడు రిజ్వాన్ తండ్రి రజాక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఉపవైద్యాధికారి



**శంకరపట్నం, జూలై 23,:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి, మలేరియా జిల్లా అధికారి వైద్యులు రాజగోపాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాదుల ముప్పు అధికంగా ఉన్న గ్రామాలు,సానిటేషన్,డ్రై డే ఆక్టివిటీస్ పై ఆరాతీసి, వర్షాకాలంలో ప్రబలే వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. డైయోరియా, డెంగ్యూ పరిక్ష కిట్లను ఆరోగ్య కేంద్రానికి అందించి ఎవరికైనా వ్యాది లక్షణాలు కనిపిస్తే కరీంనగర్ కు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రావణ్ కుమార్, వైద్యులు ఎం.సురేష్, హెల్త్ సూపర్వైజర్ అనీల్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, ఫార్మాసిస్ట్ అర్చన పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ మృతికి ఆరోగ్య కేంద్ర సిబ్బంది నివాళులు



**శంకరపట్నం, జూలై 23,:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ కు చెందిన ఆశా వర్కర్ మాతంగి భాగ్య లక్ష్మి (40) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందింది. లక్ష్మికి ఒక కుతరు,ఒక కుమారుడు ఉండగా మండల ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామంలోని ప్రజలకు లక్ష్మి విశేష సేవలందించిందని గుర్తు చేస్తూ మృతురాలికి నివాళులర్పించి ఆ కుటుంబానికి ఆరోగ్య కేంద్ర వైద్యులు శ్రావణ్ కుమార్, సిబ్బంది ప్రగాఢ సానుభూతిని తెలిపారు

## ఘనంగా డిసిసి కార్యదర్శి ఇర్ఫాన్ పుట్టినరోజు వేడుకలు



**మానకొండూర్, జూలై 23,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రలో యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోంద్ర సురేష్ ఆధ్వర్యంలో బుధవారం డిసిసి కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ పుట్టినరోజు వేడుకలను నాయకులు కేక్ కోసి మిఠాయిలు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్ గౌడ్, నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, వరాహల చారి, నరేష్ గౌడ్, రమేష్, సుమన్, మహమ్మద్ అజర్, అశోక్, శ్రీనివాస్ గౌడ్, సాయి చరణ్, శ్రీకాంత్, అర్జున్, హరీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**ఇల్లంతకుట, జూలై 23,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యాసంస్థల బంద్ కు సహకరించి విజయవంతం చేసిన విద్యాసంస్థలకు,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు బండారి చందు గౌడ్,పున్ని పవన్, దొమ్మటి శ్రీహరి, గుంటి రాజు , జామచెట్టి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

# రోహిత్, కోహ్లీ 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..



ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %u%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లి షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు. ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉండటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లి, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాలని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్టులలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉండటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లీ, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ు్రూ% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లీ, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.

## పలు మార్పులతో బరిలోకి దిగనున్న ఇరుజట్లు

ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. బుధవారం ప్రారంభమైన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కీలకమైన ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు మార్పులు చేశాయి. ముఖ్యంగా ఇండియా గాయపడిన తెలుగు కుర్రాడు, పేస్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి స్థానంలో మరో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ ను జట్టులోకి తీసుకుంది. ఇక స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ లో ఆడనున్నాడు. 24 ఏళ్ల కుర్ర పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయనున్నాడు. అలాగే వెటరన్ ప్లేయర్ కరుణ్ నాయర్ స్థానంలో లెఫ్టాండర్ సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. ఇక ఈ వేదిక స్వింగ్ బౌలింగ్ కు అనుకూలంగా ఉండటంతో అటు బ్యాట్ కు ఇటు బంతికి సమతూకం ఉండనుందని తెలుస్తోంది. ఈ వేదికపై ఇండియా ఎప్పుడూ గెలవకపోవడంతో.. ఈసారి లెక్క సరి చేయాలని భావిస్తోంది. ఇక గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగిన ఈ మ్యాచ్ లో కొన్ని మార్పులతో భారత్ ఆశ్చర్యపర్చింది. ముఖ్యంగా వెటరన్ కరుణ్ స్థానంలో సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. అనుభవం కంటే కూడా ఫామ్ నే దృష్టిలో పెట్టుకుని టీమ్ మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉంది. ఇప్పటికే మూడు టెస్టులు ఆడిన కరుణ్.. కంబ్యాక్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఆరు ఇన్నింగ్స్ లలో కలిపి 131 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. మరోవైపు శార్దూల్ ను తీసుకుని ఆశ్చర్యానికి గురి చేసింది. నితీశ్ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కాగా, శార్దూల్ బౌలింగ్ ఆల్ రౌండర్. తొలి టెస్టులో తను విఫలం కాగా, ఈ మ్యాచ్ లో ఆకట్టుకోవాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఇక కెప్టెన్ గా ఈ సిరీస్ లోనే బాధ్యతలు తీసుకున్న శుభమాన్ గిల్.. ఈ మ్యాచ్ లోనూ టాస్ గెలవలేదు. వరుసగా నాలుగోసారి కూడా టాస్ ఓడిపోయాడు. మరోవైపు టాస్ గెలిచిన స్టోక్స్ .. మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ తీసుకున్నాడు. ఈ వేదికపై ఫస్ట్ బౌలింగ్ చేసిన రికార్డు లేకపోయినప్పటికీ, తమ జట్టుపై ఉన్న విశ్వాసంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. తొలి రోజు క్లౌడ్ కవర్ ఉండటంతోపాటు పిచ్ కాస్త బౌలర్లకు సహకరిస్తుండటంతో స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మ్యాచ్ ద్వారా అనుల్ కాంబోజ్ అరంగేట్రం చేశాడు. చివరిసారి ఈ వేదికలో దిగ్గజం అనిల్ కుంబ్లే అరంగేట్రం చేయగా.. ఇప్పుడే అదే ఇన్షియల్ (ఏకే) గల కాంబోజ్ కూడా డెబ్యూ చేయడం విశేషం. మరో వైపు అంతర్జాతీయ క్రికెట్లో ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లను కుంబ్లే తీయగా, డొమెస్టిక్ లో కాంబోజ్ ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లు తీయడం విశేషం. తను కూడా కుంబ్లేలాగా రాణించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.



## మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం


### వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం

ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్?లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్?ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్?లో తొలిసారిగా టీ20 సిరీస్?ను సొంతం చేసుకున్న టీమ్?ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్?లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు.కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది.హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్?, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో ఓడిపోయింది.

## కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్న జైస్వాల్

టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్టుల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో అప్పర్ కట్‌తో ఔరా అనిపించాడు. తొలి సెషన్ ఆటలో ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్‌ను తనదైన అప్పర్ కట్‌తో బౌండరీ తరలించాడు. ఈ షాట్‌కు జోఫ్రా ఆర్చర్‌తో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లు వావ్.. అంటూ నోరెళ్లబెట్టారు. మూడో టెస్ట్‌లో ఆర్చర్ బౌలింగ్‌లోనే (13, 0) ఔటైన జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో మాత్రం ఆ తప్పిదాలను రిపీట్ చేయలేదు.భారత తొలి ఇన్నింగ్స్ 24వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆర్చర్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ ఆఖరి వరకు వెయిట్ చేసి అప్పర్ కట్ షాట్ ఆడాడు. ఫస్ట్ స్లిప్ ఫీల్డర్‌పై నుంచి బంతి బౌండరీకి దూసుకెళ్లింది. మరోవైపు నియంత్రణ కోల్పోయి జైస్వాల్ కిందపడిపోయాడు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఈ షాట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'జైస్వాల్..ఏం గుండెరా నీది'అని ఈ షాట్‌ను మెచ్చుకుంటున్నారు. కొంచెం అటు ఇటైనా.. జైస్వాల్ ఔటయ్యేవాడు. రిస్క్ చేసి బంతిని అద్భుతంగా బౌండరీ తరలించాడు. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ టాస్ ఓడిన భారత్.. బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆచితూచి ఆడిన ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ వికెట్ నష్టపోకుండా 26 ఓవర్లలో 78/0 స్కోర్‌తో తొలి సెషన్‌ను ముగించారు. ఇద్దరూ హాఫ్ సెంచరీకి చేరువయ్యారు.

## ముగింపు అంచున రోహిత్ శర్మ కెరీర్



ఐసీసీ టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలలో భారత క్రికెట్ జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ ముగింపు అంచున ఉంది. 38 ఏళ్ల రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌తో పాటు టీ20 నుంచి కూడా రిటైర్ అయ్యాడని తెలిసిందే.ఇప్పుడు అతను వన్డేల్లో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, ఈ సంవత్సరం టీమిండియా చాలా తక్కువ వన్డే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. అందువల్ల, గౌతమ్ గంభీర్ సన్నిహితుడు రోహిత్ ఫామ్‌పై చాలా ప్రభావం చూపుతుంది. ఇటీవల, భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు హర్భజన్ సింగ్ కూడా దీని గురించి మాట్లాడాడు. 2027 ఇంకా చాలా దూరంలో ఉందని అతను తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇతర ఫార్మాట్లలో ఆడటం లేదు. అయితే, స్థిరంగా క్రికెట్ ఆడకపోతే, ఆట ముందుకు సాగదు. ధోని ఐపీఎల్‌లో ఆడుతున్నా.. గత మూడు సంవత్సరాలుగా అతని ప్రదర్శన గతంలో ఉన్నంతగా లేదు. ఇప్పుడు రోహిత్, కోహ్లీల పరిస్థితి కూడా ఇలాగే మారింది.భారత జట్టు అనుభవజ్ఞుడైన ఆటగాడు రోహిత్ శర్మ భవిష్యత్తు కెరీర్ గురించి అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రోహిత్ శర్మ వయసు ప్రస్తుతం 38 సంవత్సరాలు. అతను వన్డే ప్రపంచ కప్ ఆడే సమయానికి అతనికి 40 సంవత్సరాలు ఉంటుంది. ప్రస్తుతం అతని ఫిట్‌నెస్‌పై చాలా ప్రశ్నలు తలెత్తాయి. కాబట్టి, ఇటువంటి పరిస్థితిలో, అతని బరువు, ఫిట్‌నెస్ కారణంగా అతని పునరాగమనం కష్టంగా అనిపిస్తుంది. హిట్‌మ్యాన్ బ్యాట్ పరుగులు రాబట్టడంలో తరుచుగా విఫలమవుతూనే ఉంది. ఇలాంటి బ్యాటింగ్ కారణంగా, అతను కొన్నిసార్లు జట్టుకు భారంగా మారుతున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, గౌతమ్ గంభీర్ కూడా లయలో లేకుండా జట్టులోకి తిరిగి రావడానికి అతనికి అవకాశం ఇవ్వలేదనేది పెద్ద ప్రశ్నగా మారింది.వీటన్నిటిలో అతి ముఖ్యమైన కారణం మైదానం నుంచి దూరంగా ఉండడం. వాస్తవానికి, భారత జట్టు రాబోయే కాలంలో తక్కువ వన్డే సిరీస్‌లు ఆడవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్ శర్మ మైదానానికి దూరంగా ఉంటాడు.



## రసెల్‌కు ప్రత్యేక గౌరవం

వెస్టిండీస్ స్టార్ ఆల్?రౌండర్ 37ఏళ్ల అండ్రూ రసెల్ తన ఇంటర్నేషనల్ కెరీర్?లో చివరి మ్యాచ్ ఆడేశాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20 సిరీస్?లో భాగంగా తాజాగా జరిగిన రెండో మ్యాచ్‌తో రసెల్ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. కాగా, స్వదేశంలో జరిగే ఆస్ట్రేలియా సిరీస్?లో రెండు మ్యాచ్?ల తర్వాత కెరీర్ ముగించనున్నట్లు రసెల్ ఇటీవలే ప్రకటన చేశాడు. ఇక తాజా మ్యాచ్?తో రసెల్ 15ఏళ్ల కెరీర్?కు ఎండ్ కార్డ్ పడింది.ఈ మ్యాచ్? ఆరంభానికి ముందు వెస్టిండీస్-ఆస్ట్రేలియా ఆటగాళ్లు రస్సేల్?కు మైదానంలో ఇరువైపులా నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. అందరికీ అభివాదం చేసుకుంటూ రసెల్ గ్రౌండ్?లోకి వచ్చాడు. అతడికి గోల్డెన్ బ్యాట్ బహుకరించారు. మ్యాచ్ అనంతరం రసెల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనకు ఈ అవకాశం ఇచ్చిన విండీస్ క్రికెట్ బోర్డు, అభిమానులకు థాంక్స్ చెప్పాడు. 'ఈ అవకాశం వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. సొంత (విండీస్) ప్రేక్షకుల ముందు చివరి మ్యాచ్ ఆడటం చాలా ఆనందంగా ఉంది. వెస్టిండీస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ అనేక మ్యాచ్?లు ఆడటం సంతోషంగా ఉంది. జట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా. నాకు ఇన్నేళ్ల కెరీర్?లో మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు' అని రసెల్ అన్నాడు. కెరీర్?లో చివరి మ్యాచ్?లోనూ రసెల్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్?లో ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చి రసెల్ రఫ్ఫాడించాడు. 15 బంతుల్లోనే 240 స్ట్రైక్ రేట్?తో 36 పరుగులు చేశాడు. ఇందులో 2 ఫోర్లు, 4 సిక్స్?లు ఉండడం విశేషం. దీంతో విండీస్ 20 ఓవర్లలో 172 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో ఆసీస్ ఈ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలోనే రెండే వికెట్లు కోల్పోయి అందుకుంది. జోష్ ఇంగ్లిష్ (78 పరుగులు), కామెరూన్ గ్రీన్ (56) అదరగొట్టారు.2010లో రసెల్ టెస్టు మ్యాచ్?తో అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. శ్రీలంకతో అరంగేట్రం చేశాడు. అయితే రసెల్?కు అదే తొలి, ఆఖరి టెస్టు మ్యాచ్ అయ్యింది. ఎక్కువగా టీ20, వన్డేల్లోనే ఆడాడు. 86 %u%20 మ్యాచ్?లలో వెస్టిండీస్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో 1122 పరుగులు చేశాడు. అలాగే 61 వికెట్లు పడగొట్టాడు. ఇక 56 వన్డేలు ఆడిన రసెల్ 1034 రన్స్ చేశాడు. 70 వికెట్లు కూల్చాడు. కాగా, వెస్టిండీస్ 2012, 2016లో టీ20 వరల్డ్?కప్ ఛాంపియన్?గా నిలిచింది. ఈ రెండు ప్రపంచకప్ జట్లలో రసెల్ సభ్యుడు.

### పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర

టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్ చరిత్ర సృష్టించాడు. 35 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్ర చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్‌తో అన్షుల్ కంబోజ్.. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. భారత్ తరఫున టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన 318వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు.భారత పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో అన్షుల్ కంబోజ్ ఈ అవకాశాన్ని అందుకున్నాడు. ఆకాష్ దీప్ తరహా శైలిలోనే బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉండటంతో ప్రసిధ్ కృష్ణను కాదని ఈ యువ పేసర్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. దాంతో అనిల్ కుంబ్లే సరసన ఈ యువ పేసర్ నిలిచాడు. 1990లో మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానం వేదికగానే అనిల్ కుంబ్లే టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అన్షుల్ కంబోజ్.. ఈ మైదానంలో తొలి మ్యాచ్ ఆడుతున్నాడు. ఓవరాల్‌గా ఈ మైదానంలో అరంగేట్రం చేసిన 11వ ఆటగాడిగా అన్షుల్ కంబోజ్ నిలిచాడు. 51 ఏళ్ల తర్వాత ఈ ఘనతను అందుకున్న తొలి భారత పేసర్‌గా రికార్డ్ సాధించాడు. 1974లో మదన్ లాల్ ఇదే మైదానంలో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు.హర్యానాకు చెందిన అన్షుల్ కంబోజ్.. గత సీజన్ రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసి అందరి దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో అన్షుల్ కంబోజ్ మెరుగైన రికార్డ్స్ ఉన్నాయి. జయ్ హజారే ట్రోఫీ 2023-24లో హర్యానా విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 3.58 ఎకానమీతో 17 వికెట్లు పడగొట్టాడు. 30 టీ20ల్లో 19.85 సగటుతో 28 వికెట్లు పడగొట్టాడు. 25 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 20.20 సగటుతో 40 వికెట్లు తీసాడు. 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 22.89 సగటుతో 79 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ ఏ తరఫున రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు తీయడంతో పాటు బ్యాటింగ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు. బ్యాటింగ్ సామర్థ్యం కలిగి ఉండటం అతని అదనపు బలం. దాంతోనే అతనికి టీమిండియా మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 2-1తో వెనుకంజలో ఉన్న టీమిండియా.. సిరీస్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్ గెలవడం కీలకం.

# విశ్వజ



## తన కోపమే.. తన శత్రువు!

తన కోపమే తన శత్రువు అని పెద్దలమాట. అనవసరమైన ఆవేశం అనేక అనర్థాలకు కారణం అవుతుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. చీటికీ మాటికీ చిటపటలాడుతుంటే.. సామాజిక బంధాలపైనా దుష్ప్రభావం పడుతుంది. నియంత్రణ కోల్పోతే.. కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమిస్తుంది. కారణం లేకుండా వచ్చే కోపం.. గుండె సంబంధ సమస్యల్ని పెంచుతుంది. ఇవే కాకుండా.. అనేక ఆరోగ్య సమస్యలకు 'కోపం' ముఖ్యకారణం అవుతుంది. గుండెకు చేటు.. ఎప్పుడూ ఆగ్రహంతో ఊగిపోయేవారిలో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కోపం వచ్చినప్పుడు రక్తపోటు గణనీయంగా పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనవసరంగా కోపానికి వచ్చేవారిలో కరోనరీ హార్ట్ డిసీజ్ (సీహెచ్‌డీ) ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. కోపంలో ఉన్నప్పుడు ఒత్తిడి హార్మోన్లయిన అడ్రినలిన్, కార్టిసాల్ వేగంగా విడుదలవుతాయి. దాంతో రక్తపోటు, గుండెకొట్టుకోవడం పెరిగి.. గుండెపోటుకు దారితీస్తుంది. మానసికంగానూ ముప్పే.. తరచుగా కోపానికి రావడం వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. అందరిపైనా ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తుంటే.. దగ్గరివాళ్లు కూడా దూరమవుతారు. ఫలితంగా ఒంటరిగా మిగిలిపోతారు. ఈ పరిస్థితి నిరాశ, ఆందోళనకు దారితీస్తుంది. కొందరిలో నిద్రలేమి సమస్య కూడా కనిపిస్తుంది. దీర్ఘకాలంలో ఏకాగ్రత లోపించడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం దెబ్బతినడం లాంటివి జరుగుతాయి.

## ఒక కప్పు సోయాబీన్‌ను ఉడకబెట్టి తింటే ఎన్నో సమస్యలకు పరిష్కారం..!!

ఆరోగ్యవంతమైన ఆహారాల్లో సోయాబీన్ ది మొదటి స్థానం. వీటిల్లో మంచి పోషకాలు ఉంటాయి. సోయా బీన్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. వీటిని రోజంతా నీటిలో నానబెట్టి సాయంత్రం ఉడికించి తినటం ద్వారా ఆరోగ్యం పరంగా ప్రయోజనాలు అధికంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో ప్రొటీన్లతో పాటుగా పలు రకాల విటమిన్లు.. ఐరన్ తో సహా శరీరానికి కావాల్సిన పోషాలు ఉంటాయి. ప్రతీ రోజు సోయాబీన్స్ ను ఉడక బెట్టి కప్పు మోతాదులో తీసుకోవటం ద్వారా ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, ఫైబర్ 6 గ్రాములు లభిస్తాయి. అలాగే విటమిన్లు కె, బి9, బి1, బి2, బి3, బి5, బి6, ఐరన్,



మాంగనీస్, ఫాస్ఫరస్, కాపర్, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సెలీనియం, క్యాల్షియం అధిక మొత్తంలో ఉంటాయి. అందువల్ల పోషకాహార లోపంతో బాధపడుతు న్నవారు సోయాబీన్ ను రోజూ తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో జీవ క్రియలు సక్రమంగా జరుగుతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. నాన్‌వెజ్ తినని వారు ప్రోటీన్ల కోసం వీటిని తినవచ్చు. సోయాబీన్‌లో ఉండే ప్రోటీన్ల కారణంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

# డైటింగ్ చెయ్యకుండా బరువు తగ్గొచ్చా?



ఊబకాయం సమాజంలో ప్రస్తుతం అతిపెద్ద సమస్య. అధిక బరువుతో బాధపడుతున్న వారు బరువు తగ్గడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ప్రతిరోజు జిమ్ కి వెళ్లే వాళ్ళు, విపరీతమైన డైటింగులు చేసేవాళ్లు, తక్కువ కాలంలో ఎక్కువ బరువు తగ్గాలని అదేపనిగా ఫోకస్ చేసే వాళ్ళు ఉన్నారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. డైటింగ్ లేకుండా కూడా బరువును ఈజీగా తగ్గవచ్చు కొందరు బరువు తగ్గడం కోసం భోజనం మానేసి రకరకాల డైటింగ్ పద్ధతులను ఫాలో అవుతూ ఉంటారు. అయితే బరువు తగ్గాలనుకునేవారు డైటింగ్ ఒకటి చేస్తే సరిపోదు. డైటింగ్ లేకుండా కూడా బరువును ఈజీగా తగ్గవచ్చు. అయితే దానికి ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. బరువు తగ్గాలంటే ఇవి పాటించండి బరువు తగ్గాలని భావించేవారు డైటింగ్ చేయక పోయినప్పటికీ కొన్ని పద్ధతులను పాటిస్తే బరువు అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకుంటే డైటింగ్ చేయకున్నా పర్వాలేదు కానీ ఆహార నియమాల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చక్కెర కంటెంట్ ఎక్కువగా ఉండే పానీయాలు తాగకూడదు. టీ, కాఫీల వంటి వాటికి దూరంగా ఉండాలి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి చేస్తే కూడా ఈజీగా బరువు తగ్గుతారు కొవ్వు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ప్రతిరోజు తప్పనిసరిగా వాకింగ్ చేయడం ఒక అలవాటుగా మార్చుకోవాలి. పని లేకుండా అధిక బరువు నుంచి విముక్తి పొందాలంటే పూర్తిగా ఆహారాన్ని మానేయాల్సిన అవసరం లేదు. మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని క్రమ పద్ధతిలో కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. శారీరక వ్యాయామం చేయడం, క్రమ పద్ధతిలో ఎక్సర్సైజులు చేయడం, యోగా వంటివి చేయడం చేయాలి.వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు, వీటితో కూడా బెనిఫిట్స్ క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవరచుకుంటే ఊబకాయానికి చెక్ మంచి జీవనశైలి ని అలవర్చుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు నిద్రపోవడం వంటి మంచి అలవాట్లను నేర్చుకోవాలి. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి నిద్రపోయే వరకు ఒక మంచి క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవరచుకోవడం వలన ఊబకాయం సమస్య నుండి విముక్తి పొందవచ్చు. ఆరోగ్యకరమైన శరీరాన్ని కూడా పొందవచ్చు.

# గర్భిణీ స్త్రీలు ఎండి చేపలు తింటున్నారా..?

గర్భిణీ స్త్రీల ఆహారం విషయంలో అనేక సందేహాలు ఉంటాయి, ముఖ్యంగా సంప్రదాయ ఆహార పదార్థాలైన ఎండి చేపల విషయంలో. సాధారణంగా, గర్భిణీ స్త్రీలు ఎండి చేపలు తినడం సురక్షితమే, కానీ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. ఎందుకు సురక్షితం? ఎండి చేపలు పోషకాలతో నిండి ఉంటాయి. వీటిలో ప్రోటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు, విటమిన్ డి, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు గర్భిణీ స్త్రీలకు, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు శిశువు మెదడు, కళ్ళ అభివృద్ధికి తోడ్పడతాయి. విటమిన్ డి ఎముకల ఆరోగ్యానికి, కాల్షియం దంతాల నిర్మాణానికి కీలకం. %ూాంజవతీఅంవవవత్ూాశీషవతీవస ఎఎ:ూాశ్రీఖఎ ఎఱఅవశీ ూాశ్రీంశీ =ఝుం% "హంస మహాపురుష రాజయోగంతో ఈ రాశులవారికి కుబేర యోగం" తీసుకోవాల్సిన జాగ్రత్తలు: మెర్క్యూరీ స్థాయిలు: కొన్ని పెద్ద చేపల్లో మెర్క్యూరీ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. అధిక మెర్క్యూరీ శిశువు నాడీ వ్యవస్థకు హానికరం. కాబట్టి, సార్డిన్‌లు, అంజెల్ చేపలు వంటి చిన్న చేపల ఎండిన రూపాలను ఎంచుకోవడం మంచిది. షార్క్, స్వోర్డ్‌ఫిష్, కింగ్‌మెకెరల్ వంటి పెద్ద చేపలకు దూరంగా ఉండాలి. శుభ్రత, నిల్వ: ఎండి చేపలను శుభ్రమైన వాతావరణంలో, పరిశుభ్రంగా తయారు చేసి, నిల్వ చేసినవి మాత్రమే తినాలి. వాటిలో ఎలాంటి శిలీంధ్రాలు (ఫంగస్) లేకుండా చూసుకోవాలి. ఉప్పు శాతం: ఎండి చేపల్లో ఉప్పు శాతం ఎక్కువగా ఉంటుంది. గర్భధారణ సమయంలో అధిక ఉప్పు రక్తపోటుకు దారితీయవచ్చు. కాబట్టి,



ఎండి చేపలను తినే ముందు నీటిలో బాగా నానబెట్టి, ఉప్పు తగ్గించి వండుకోవాలి. వండుకునే విధానం: ఎండి చేపలను బాగా ఉడికించి తినాలి. పచ్చిగా లేదా సగం ఉడికించిన వాటికి దూరంగా ఉండాలి. మొత్తంగా, గర్భిణీ స్త్రీలు ఎండి చేపలను మితంగా, సరైన జాగ్రత్తలతో తీసుకుంటే పోషక ప్రయోజనాలను పొందవచ్చు. ఏదైనా సందేహం ఉంటే మీ డాక్టర్ లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

# మార్కెట్

## వాట్సాప్‌లో కుప్పలు తెప్పలుగా మెసేజ్‌లు వస్తున్నాయా..?

### మీ కోసమే స్పెషల్ ఫీచర్ తెస్తున్న మెటా కంపెనీ..!

వాట్సాప్ యూజర్లకు మెటా కంపెనీ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది యూజర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తుంటుంది. వాట్సాప్‌లో కుప్పలు తెప్పలు సందేశాలు వస్తుంటాయి. వాటన్నింటిని చదవడం ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ క్రమంలోనే సరికొత్తగా వాట్సాప్‌కు 'క్విక్ రీక్యాప్' పేరుతో కొత్త ఏఐ ఎనేబుల్డ్ ఫీచర్‌ను జోడించబోతున్నది. దాంతో యూజర్లలు చదవలేని మల్టిపుల్ మెస్సేజెస్ ముఖ్యాంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. అంటే ఒక్కో మెసేజ్‌ను చదవాల్సిన అవసరం లేకుండా అన్నింటిని కలిపి ముఖ్యాంశాలను అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ వాట్సాప్ ఆండ్రాయిడ్ బీటా వెర్షన్ 2.25.21.12లో బీటా టెస్టర్లకు అందుబాటులో ఉందని వాట్సాప్ ట్రాకర్ వాబీఇన్ఫో తెలిపింది.




# అదానీ కోసం డబుల్ ఇంజిన్ సర్కార్లు..

### విద్యుత్తు కాంట్రాక్టుల్లో అదానీ కంపెనీలకు అనుచిత లబ్ధి

### పోటీ లేకుండా టెండర్లు కట్టబెట్టడానికి కొత్త నిబంధనలు

### బీజేపీపాలిత మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాల నిర్వాకం

హైదరాబాద్ : ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్ కంపెనీల ప్రయోజనాల కో సం ప్రధాని మోదీ ఉవ్విళ్లూరుతారని విపక్షాలు మండిపడుతూ ఉంటాయి. ప్రతిపక్ష నేతల ఆరోపణలను నిజం చేస్తూ అదానీ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రంలోని ఎన్డీయే సర్కారు పలు నిర్ణయాలు తీసుకోవడం ఇప్పటికే వివాదాస్పదమయ్యింది. తాజాగా రాష్ట్రాల్లోని బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్లు కూడా అదానీకి ప్రయోజనం చేకూర్చడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుండటం, దాని కోసం ఏకంగా టెండర్ల నిబంధనల్లోనే మార్పుచేర్పులు చేయడం సంచలనంగా మారింది. ఈ మేరకు 'ది రిపోర్టర్స్ కలెక్టివ్' ఓ సంచలనాత్మక కథనంలో వెల్లడించింది. అసలేం జరిగింది? బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్ర, రాజస్థాన్ విద్యుత్తు అవసరాల కోసం ఇటీవల టెండర్



నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. 25 సంవత్సరాలకు గానూ రాష్ట్ర విద్యుత్తు సరఫరా కోసం విద్యుత్తు ఉత్పత్తి కంపెనీలు బిడ్లు దాఖలు చేయాల్సిందిగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, సోలార్ విద్యుత్తుతో పాటు థర్మల్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేసే కంపెనీలే ఈ బిడ్డింగ్‌లో పాల్గొనాలంటూ రెండు ప్రభుత్వాలు కొత్త నిబంధనలు తీసుకొచ్చాయి. దీంతో సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టిన కొత్త కంపెనీలు, ఏండ్ల నుంచి థర్మల్ రంగానికే పరిమితమైన పాత కంపెనీలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొనడానికి వీలు లేకుండా పోయింది. అటు సోలార్, ఇటు థర్మల్ విద్యుత్తును ఉత్పత్తి చేసే అదానీ గ్రూప్ వంటి అతి తక్కువ కంపెనీలే ఈ బిడ్డింగ్‌లో పాల్గొనే అర్హతను సంపాదించాయి. బిడ్డింగ్ ప్రక్రియలో చివరకు అదానీ కంపెనీ మాత్రమే మిగిలింది. దీంతో మహారాష్ట్రకు 6,600 మెగావాట్లు (5,000 మెగావాట్లు సోలార్ విద్యుత్తు, 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు) సంబంధించిన కాంట్రాక్ట్‌ను అదానీ కంపెనీ గెలుచుకొన్నది. ఇక రాజస్థాన్‌కు అవసరమైన 11,200 మెగావాట్ల (8,000 మెగావాట్లు సోలార్ విద్యుత్తు, 3,200 మెగావాట్లు థర్మల్ విద్యుత్తు) ప్రాజెక్టులో అదానీ గ్రూప్ కంపెనీ ముందంజలో నిలిచింది.

విమర్శల జడివాన.. అదానీ గ్రూప్ కంపెనీకి లబ్ధి చేకూర్చడానికే బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను మార్చాయని హక్కుల కార్యకర్తలు మండిపడుతున్నారు. 2014 బొగ్గు కుంభకోణం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవర్తించాయని ధ్వజమెత్తుతున్నారు. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరాలో గుత్తాధిపత్యం కారణంగా కరెంటు ఛార్జీలు పెరిగే ప్రమాదమున్నదని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది అంతిమంగా వినియోగ దారులపై అదనపు భారంగా మారుతుందని విరుచుకుపడుతున్నారు.




## ట్రంప్ టారిఫ్‌లకు స్మార్ట్ ట్రిక్

న్యూయార్క్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలను అధిగమించేందుకు అక్కడి కంపెనీలు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. అగ్రరాజ్య విమానయాన సంస్థ డెల్టా ఎయిర్‌లైన్స్.. ఫ్రాన్స్‌లో తయారైన తమ ఎయిర్‌బస్ విమానాల నుంచి ఇంజిన్లను విడదీసి స్వదేశానికి తెచ్చుకుంటున్నది. అలా మిగతా విడిభాగాలనూ దిగుమతి చేసుకుంటున్నది. దీంతో 10 శాతం సుంకాలు తగ్గుతున్నాయి. దీన్నే టారిఫ్ ఇంజినీరింగ్ అంటారు. ఇది లీగల్. నిబంధనలకు లోబడే ఈ ప్రక్రియ సాగుతుండటంతో సుంకాల నుంచి ఉపశమనం లభిస్తున్నది. నిజానికి ఇది ఇప్పటిది కాదు. 1881లోనే దీన్ని ప్రయోగించి కార్పొరేట్లు లబ్ధి పొందారు.

# ఏఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

**దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం**

**త్వరలోనే యాప్ రూపొందిస్తాం**

**అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి**

**ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు**

**సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష**




విజయవాడ,జూలై23 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు- మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

**అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**

న్యూఢిల్లీ,జూలై23 : పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయివరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

**ఉద్యోగసంఘాలకు మినహాయింపులపై స్పష్టత ఇవ్వాలి**

**ఇటీవలి బదిలీలపై లెక్కలు తేల్చాలన్న మంత్రి సత్యకుమార్**

అమరావతి,జూలై23 : వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్య శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల ప్రక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సాధారణ పాలనా శా(జిఎడి) గుర్తింపు పొందిన 6 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సాధారణ బదిలీలనుంచి వివిధ స్థాయిల్లో మినహాయింపు పొందారు. కార్మిక చట్టాల పరిధిలో పనిచేసే కొన్ని ట్రేడ్ యూనియన్లు కోర్టు ద్వారా తమ ప్రతినిధులకు మినహాయింపు పొందాయి. వీరికి మినహాయింపు అర్హత లేదని ఒక వాదన ఉంది. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడైయ్యాయి. గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులకు 9 సంవత్సరాల మినహాయింపును ఇచ్చే విషయంలో వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మినహాయింపును ఒకే విడతలో ఇవ్వాలా, వేరువేరు కాలాల్లో అన్వయించాలా అన్న అంశంపై స్పష్టత కొరవడడంతో...దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్రతినిధులు 15-20 సంవత్సరాల పాటు- ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. తదుపరి సాధారణ బదిలీల్లో ఈ విషయంపై స్పష్టమైన విధానాన్ని అవలంబించడానికి తగు ప్రతిపాదనల్ని రూపొందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సూచించారు. పలు సంఘాలు బదిలీల నుంచి తమ ప్రతినిధులకు మినహాయింపులు కోరుతున్న నేపథ్యంలో ఆయా అంశాలపై స్పష్టత రూపొందించాలని మంత్రి కోరారు.

# శ్రీశైలంలో వైభంగా ఆరుద్రోత్సవం

శ్రీశైలం,జూలై23 : శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక సంస్థల పెట్టుబడులు

**పెట్టుబడులపై మరో ముందుడు**

**విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం**

**సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం**

**భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్**

అమరావతి,జూలై23 : ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్ఠాత్మక సంస్థలైన సిఫీ, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్ఠాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ-కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టె-క్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్కుల నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

**బిఎసిలో అంగీకరించిన ప్రభుత్వం**

న్యూఢిల్లీ,జూలై23 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్లు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

**మూడోరోజూ ఉభయసభలు వాయిదా**

న్యూఢిల్లీ,జూలై23 : ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# ఐపిఎస్ సంజయ్‌కు బెయిల్ కేసు

**49 పేజీల హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం**

న్యూఢిల్లీ,జూలై23 : ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు- స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

# యాదాద్రీశుడికి రూ.2,45,48,023 నగదు

యాదగిరిగుట్ట,జూలై23 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా సమకూరుతోంది. ఇటీవల భారీగా వస్తున్న భక్తులతో హుండీ ఆదయం పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు.



# పవన్ స్వాగ్ అంటే ఇష్టం: నారా లోకేశ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జోరు చూస్తుంటే గత సినిమాల తాలూకు రికార్డులు బద్దలు కొట్టేలా ఉన్నాడు. మొదటి రోజు ఓపెనింగ్స్ ఊహించిన దానికి మించి ఉండేలా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసిన హరిహర వీరమల్లు హంగామా కనిపిస్తోంది. పవర్ స్టార్‌ను ఎప్పుడెప్పుడు స్క్రీన్ మీదా చూస్తామా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరికొన్ని గంటల్లో హరిహరుడు వీరతాండవం చేయబోతున్నాడు. కాగా హరిహర వీరమల్లుకు అటు- సినీ ప్రముఖులు.. ఇటు- రాజకీయ ప్రముఖులు తమ అబినందనలు తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ హరిహర వీరమల్లుకు విషెష్ తెలియజేస్తూ 'మా పవన్ అన్న సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న చిత్ర బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ ఈ సినిమాను చూసేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన వ్యక్తిగత ఖాతాలో టీ-÷-వట్ చేసారు. నారా లోకేష్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నారా లోకేష్ కు కృతజ్ఞలు తెలుపుతూ కామెంట్స్ చేస్తున్నారు. నేడు ప్రీమియర్స్ తో విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమాను పవర్ స్టార్ తో కలిసి నారా లోకేష్ స్పెషల్ చూడబోతున్నట్టు- సమాచారం.

## హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.



## 20 ఏళ్ల కెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్టులు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.






## హరిహర వీరమల్లు కథపై అప్పుడే అంచనాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వెండితెర ఆగమనానికి మరెంతో టైమ్ లేదు. హరిహర వీరమల్లు ప్రీమియర్స్ తో రిలీజ్ కాబోతోంది. అందుకు సంబంధించి బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే అసలు ఈ సినిమా ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ ఏంటి ఎలా ఉందని ఈలోగానే కొందరు ఆరాలు స్టార్ట్ చేసారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హరిహర వీరమల్లు టాక్ ఎలా ఉందంటే.. క్రిష్ జాగర్లమూడి రాసిన ఈ సినిమా కథ చాలా బాగుందట. కోహినూర్ డైమండ్ చుట్టూ తిరిగే ఈ కథను క్రిష్ అలాగే ఏ ఎం జ్యోతికృష్ణ అద్భుతంగా తెరకెక్కించారట. పవర్ స్టార్ ఎంట్రీ సీన్ చాలా బాగుంటుందని ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తుందని టాక్. అయితే సినిమాలో ఎక్కువ క్యారెక్టర్స్ ఉండడం వలన పాత్రల పరిచయానికి కాస్త ఎక్కువ -టైమ్ తీసుకున్నారని అక్కడ కాస్త స్లో అవుతుందని, యాక్షన్ ఎపిసోడ్స్ సూపర్ గా ఉంటయట. ఇక ఇంటర్వెల్ ఎపిసోడ్ భారీగా ఉంటుందని తెలుస్తోంది. ప్రతి బ్లాక్ ఫ్యాన్స్ కు గూస్ బమ్స్ ఇస్తుందట. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈజ్ తో చాలా బాగా చేసాడని, ఎలివేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఫ్యాన్స్ కు పవర్ స్టార్ ప్యూర్ ఫ్యాన్స్ స్టఫ్ ఇవ్వబోతున్నాడని సమాచారం అందుతోంది. మరి హరహర ఎలా ఉండబోతున్నాడు అనేది మరికొన్ని గంటల్లో పూర్తి క్లారిటీ వస్తుంది.

# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

## రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు: నిత్యామీనన్

బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com